

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

ఆదివారం 27, ఏప్రిల్ 2025 పేజీలు - 8


## మిల్లు కొచ్చిన ధాన్యాన్ని జాప్యం లేకుండా అన్లోడ్ చేసుకోవాలి

హాలియా, మేజర్‌న్యూస్ : రబీ ధాన్యం కొనుగోలులో భాగంగా రైస్ మిల్లర్లు మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని జాప్యం లేకుండా అన్లోడ్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం ఆమె హాలియాలోని బాలాజీ రైస్ ఇండస్ట్రీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన దాన్యాన్ని ఎప్పటికప్పుడు వెంటనే దించుకోవాలని, జాప్యం చేయవద్దని చెప్పారు. జాప్యం చేయడం వల్ల రైతులకు ఇబ్బంది ఏర్పడుతుందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. అన్ని రకాల రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని చెప్పారు. తాలు, తరుగు పేరుతో రైతులకు ఇబ్బందులు కల్పించవద్దని ఆమె ఆదేశించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్, ఇన్చార్జి రెవిన్యూ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, బాలాజీ రైస్ ఇండస్ట్రీ యజమాని యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## బుద్ధవనం ఏర్పాట్లను పరిశీలించిన రాష్ట్ర ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్, ఐఏఎస్ అధికారి లక్ష్మి

**నల్గొండ జిల్లా బ్యూరో**

ప్రపంచ సుందరి పోటీలలో పాల్గొనే పోటీదారులు మే 12న బుద్ధవనం సందర్శిస్తున్నందున ఏర్పాట్ల లో ఎలాంటి లోటు, పాట్లు లేకుండా చూడాలని రాష్ట్ర ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్, ఐఏఎస్ అధికారి లక్ష్మి అన్నారు. మే 12న ప్రపంచ సుందరి పోటీలలో పాల్గొనే వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు బుద్ధవనం సందర్శిస్తున్న దృష్ట్యా ఏర్పాట్ల విషయ మై శనివారం ఆమె బుద్ధవనం సమావేశ మంది రంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, సంబంధిత శాఖల అధికారులతో కలిసి సమీక్ష నిర్వహిం చారు. కేవలం 15 రోజుల సమయం మాత్రమే మిగిలి ఉన్నందున త్వరితగతిన పనులు పూర్తి చేయాలని, ప్రత్యేకించి సివిల్ పనులు అన్నిటిని మే 3 నాటికి పూర్తి చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ప్రపంచ సుందరి పోటీలలో పాల్గొనే వారందరూ బుద్ధవనం రాక సందర్భంగా ప్రపంచం మొత్తం మన వైపు చూస్తు న్నదని, దీనిని దృష్టిలో ఉంచుకొని ఏర్పాట్లలో ఎలాంటి లోటు పాట్లు,ఇబ్బందుకు లేకుండా చూడాలన్నారు. అందరూ గర్వపడేలాగా ఏర్పాట్లు చేయాలన్నారు. ముఖ్యంగా బుద్ధవనం పరిసర ప్రాంతాలు, విజయ విహార్ మిగతా 2లో





## స్వర్ణగిరిలో ఘనంగా సుప్రభాత సేవ



భువనగిరి, మేజర్‌న్యూస్ : అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు.ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు.ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వర్ణగిరి క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్యక్షేత్రంలో శ్రీ అష్టలక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పంచామృతములు, పసుపు,సుగంధ ద్రవ్యాలతో వేదమంత్రోచ్చారణలతో వసంతోత్సవ సేవను శోభాయమానంగా నిర్వహించడం జరిగింది. అనంతరం అర్చక స్వాములు కర్పూర మంగళహారతులు సమర్పిం చారు. ఉదయం 10:30లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 4500 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు.స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో శనివారం సందర్భంగా జల నారాయణ స్వామి వారికి మంగళహారతులు సమర్పించారు.స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

## నిత్య కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

### సువర్ణ పుష్పార్చన లో పాల్గొన్న భక్తులు

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రంలో శనివారం భక్తులు స్వామివారిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ప్రధానాలయంలో నిత్య ఆరాధనలు, కళ్యాణం తో పాటు, సుదర్శన నరసింహ హోమం పర్వాలు శాస్త్రపరంగా జరిగాయి. సుప్రభాతంతో పంచనారసింహులను మేలుకొల్పి పూజారులు ఆరతి నివేదన జరిపి ఉత్సవమూర్తులను పంచామృతంతో అభిషేకించారు. దర్శనమూర్తులకు స్వర్ణపుష్పార్చన జరిపి అలంకరించారు. వేదమంత్రాలతో సుదర్శన నారసింహ హోమం జరిగింది. విశ్వక్సేన ఆరాధనతో పాంచరాత్ర ఆగమశాస్త్రనుసారంగా నిత్య కళ్యాణం చేపట్టారు. సాయంత్రం అలంకార సేవ ప్రతిష్టామూర్తులకు ఆరాధన జరిపారు. రాత్రి తొమ్మిది గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన.



సూర్య



# రమణయ్య మృతి బాధాకరం



నేరేడుచర్ల,మేజర్‌న్యూస్‌: పట్టణానికి చెందిన ఇటుక బట్టీల వ్యాపారవేత్త నెలకుర్తి రమణయ్య మృతి బాధాకరమని పలువురు కమ్మ సంఘం నాయకులు అన్నారు. శనివారం అనారోగ్య కారణాలతో మృతి చెందిన రమణయ్య మృతదేహాన్ని వారు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో కమ్మ సంఘం ప్రతినిధులు సుంకర ప్రదీప్తి, నిమ్మగడ్డ అన్నపూర్ణ, చెరుకూరి తిరుపతమ్మ,నామ సత్యనారాయణ ప్రసాద్, పాతూరు శ్రీనివాస్, సుంకర క్రాంతికుమార్, సుబ్బరావు, అరిబండి కిరణ్ పాల్గొన్నారు.

### తుంగతుర్తి మండలంలో

# సన్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలి

### కసిరబోయిన లింగయ్య



నూతనకల్ (తుంగతుర్తి), మేజర్ న్యూస్ : తుంగతుర్తి మండల కేంద్రంలో ఏదో ఒక గ్రామంలో సన్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రభుత్వం ప్రారంభించాలని ఆదర్శ రైతుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కసిరబోయిన లింగయ్య యాదవ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి మండలంలో సన్న వడ్ల కొనుగోలు కేంద్రం లేకపోవడం మూలంగా సన్న వడ్లు పండించిన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఒకపక్క ప్రభుత్వం సన్న వడ్లు పండించండి బోనస్ ఇస్తామని పేర్కొంటూ మరోపక్క తుంగతుర్తి మండలంలో సన్న వడ్ల కొనుగోలు కేంద్రం లేకపోవడం చాలా బాధకరమన్నారు. మండలంలో సన్న వడ్లు పండించిన రైతులు పక్క మండలమైన మద్దిరాల కేంద్రానికి తీసుకెళ్లడం అనేది రైతులకు చాలా వ్యయ ప్రయాసలతో కూడుకున్నదని సమస్యలతో కూడుకున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు సత్వరమే స్పందించి తుంగతుర్తి మండలంలో రావులపల్లి, వెంపటి, గొట్టిపర్తి, ఎనకుంట తండా, మానాపురం, తూర్పుగూడెం ఈ గ్రామాల మధ్యలో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు.

# బిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులుగా బీసీని నియమించాలి

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ బీసీ రిజర్వేషన్లకు అనుకూలమైతే బిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులుగా బీసీని నియమించాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులుగౌడ్ డిమాండ్ చేశారు. శనివారం స్థానికంగా ఏర్పాటు చేసిన బీసీ సంఘం నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ, రాష్ట్ర వ్యాప్తంగా బీసీ హక్కులకు ఉద్యమిస్తున్న సమయంలో ఇప్పుడు టిఆర్ఎస్ పార్టీ కపట ప్రేమను నటిస్తూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేసే విషయం నిజమైతే పార్టీ ఆవిర్భావం నుండి అగ్రకులమైన వెలమ కులస్తుల ఆధిపత్యంలో ఉన్నటువంటి బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా బీసీలను ఎన్నుకుని చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. ఇప్పటికైన చిత్తశుద్ధి ఉంటే ఈ నెల 27 న జరగబోయే బిఆర్ఎస్ ఆవిర్భావ సభలో రాష్ట్ర అధ్యక్షునిగా బీసీని నియమిస్తూ నిజాయితీ నిరూపించుకోవాలన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కర్నాటి శివరామకృష్ణ, రవి, మునిగంటి వెంకన్నగౌడ్, దాసరాజు జయరాజు, మహేష్, సంతోష్‌యాదవ్, వెంకటేశ్వర్లు,శ్రీనివాస్,రామారావు పాల్గొన్నారు.



# బార్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శిగా విశ్వనాథ్



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది చిత్రం విశ్వనాథం ఈ నెల 25న హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో తమ సమీప ప్రత్యర్థి సీనియర్ న్యాయవాది కొణతం శ్రీనివాసరెడ్డిపై 49 ఓట్లతో విజయం సాధించారు. కాగా విశ్వనాథ్ బార్ అసోసియేషన్ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన విజయానికి సహకరించిన బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రాంరెడ్డి, సీనియర్, జూనియర్ న్యాయవాదులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# సమాజ హితం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : సమాజ హితం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రాంరెడ్డి అన్నారు. శనివారం ఇండియన్ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సాముల రాంరెడ్డికి ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూర్‌నగర్ ప్రాంతాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు మేధావులు, జర్నలిస్టులు, యువత అందరూ సహకరించాలన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలన్నారు. జర్నలిస్టులకు న్యాయవ్యవస్థ పూర్తిగా అండగా ఉంటుందన్నారు. సమాజ శ్రేయస్సు కోసం పనిచేసే ప్రతి ఒక్కరికి సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఇండియన్ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు కోల నాగేశ్వరరావు, నరేందర్‌రెడ్డి, బసవోజు శ్రీనివాసచారి, షేక్ జానిపాషా, ఆర్‌పి గౌడ్, కీత రామనాథం, ఇట్టిమళ్ల రామకృష్ణ పాల్గొన్నారు.

# కరపత్రం ఆవిష్కరణ

రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్నపేట పట్టణ కేంద్రంలో శ్రీ బీరప్ప కామరాతిదేవి ప్రతిష్టాపన మరియు కళ్యాణ మహోత్సవ కరపత్రాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బీరప్ప గుడి ఆవరణలో ఆవిష్కరించారు. మే 02వ తేదీ శుక్రవారం నుండి మే 04వ తేదీ ఆదివారం వరకు నూతన బీరప్ప గుడి ప్రతిష్టా మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని అదేవిధంగా మే 09 వ తేదీ నుండి మే 15 వ వరకు శ్రీ బీరప్ప కామరాతిదేవి కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మే 12 వ తేదీన కురుమల ఆరాధ్య దైవం శ్రీ బీరప్పస్వామి కామరాతిదేవి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ యొక్క వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద కుర్మ మోటె లక్ష్మణ్, శెల్వోజీ ఈతపుల రాజు, బీరప్ప దేవాలయ కమిటీ అధ్యక్షులు మోటె మల్లేష్, మాజీ ఎంపీటీసీ గొరిగె నర్సింహ, మోటె అంజయ్య, సిందం లింగయ్య, బండ లింగస్వామి, మోటె యాదగిరి, మోటె మహేష్,కడగంచి అయిలయ్య, ఎమ్మె జంగయ్య, బెడద లింగస్వామి, మోటె రాజు,గొరిగె కిరణ్,బండ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



# బుద్ధవనం ఏర్పాట్లను పరిశీలించిన ఐఏఎస్ అధికారి లక్ష్మి

(మొదటిపేజీ తరువాయి)

రోడ్డుకిరిపక్కల లైటింగ్, పరిశుభ్రత చేయించాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ సమయం తక్కువగా ఉన్నందున త్వరితగతన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రపంచ సుందరి పోటీలలో పాల్గొనేవారు మన ప్రాంతానికి రావడం మన ప్రాంత అదృష్టం అని, అందువల్ల ఏర్పాట్లను పగడ్బందిగా చేయాలని ఆమె చెప్పారు. అనంతరం మీడియా ప్రతినిధులతో ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్ లక్ష్మి మాట్లాడుతూ మిస్ వరల్డ్ పోటీదారులు బుద్ధవనం సందర్శనకు వస్తున్న దృష్ట్యా అధికారులతో సమీక్షించడం జరిగిందని, దాదాపుగా ఏర్పాట్లు, పనులన్నీ పూర్తయ్యాయని, మిగిలిపోయిన కొద్దిపాటి పనులను సైతం మే 3 నాటికి పూర్తి చేస్తామని చెప్పారు. ప్రపంచ సుందరి పోటీదారుల తాత్కాలిక పర్యటన ప్రకారం మే 12న మధ్యాహ్నం 1 గంటకు వారు హైదరాబాద్ నుండి బయలుదేరి సాయంత్రం 4.30 గంటలకు బుద్ధవనం వస్తారు. విజయ విహార్ చేరుకొని అనంతరం బుద్ధవనం సందర్శించి అక్కడ ధ్యాన మందిరం,జాతకవనం తదితరాలన్ని సందర్శించిన తర్వాత తిరిగి రాత్రి 7.45 గంటలకు బయలుదేరి హైద్రాబాద్ వెళ్లనున్నారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, బుద్ధవనం ప్రాజెక్టు ఓ ఎస్ డి సుధాన్ రెడ్డి, టూరిజం శాఖ ఎస్ ఈ భాస్కరరావు, సంబంధిత శాఖల అధికారులు,తదితరులు హాజరయ్యారు.

# భూ భారతితో భూ సమస్యల పరిష్కారం

### వ్యక్తికి ఆధార్ లా రైతుకు భూధార్

### గ్రామస్థాయిలో సత్వర పరిష్కారం

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే

గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : శనివారం గుర్రంపోడ్ మండలంలో భూభారతి చట్టం 2025 ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి, ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి అన్నారు.శనివారం గుర్రంపోడు మండల కేంద్రంలో నిర్వహించిన భూ భారతి చట్టంపై అవగాహన సదస్సుల్లో వారు మాట్లాడుతూ తెలంగాణలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఏప్రిల్ 14న భూ భారతి చట్టం అమలులోకి తీసుకురావడం జరిగిందని, జిల్లా స్థాయిలో రెవెన్యూ, సిబ్బందికి అవగాహన కల్పించడం, మండల స్థాయిలో ప్రజలకు చట్టంపై అవగాహన తెచ్చేందుకు జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాల వారిగా భూ భారతి చట్టం ప్రాముఖ్యతను రైతుల సమస్యలు ఎలా పరిష్కరించాలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. గతంలో కుటుంబంలో కొంతమంది మాత్రమే భూమిని పట్టా మార్పిడి చేసుకునేవారని భూభారతి చట్టం అమలులో భాగంగా వారసత్వం/పౌతి అమలు చేసేటప్పుడు కుటుంబ సభ్యులందరికీ గ్రామ పంచాయతీలలో నోటీసులు ఇచ్చి వారం గడువు ఇస్తామని ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలుపవచ్చుని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డులు నిర్వహ ణలో భాగంగా ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న ప్రతి గ్రామంలో సదస్సులు నిర్వహించి ప్రతి రైతుకి 1(బి) అందజేస్తామని, ఏమైనా తప్పులు ఉంటే సరి చేస్తామని తెలిపారు. విస్తీర్ణంలో మార్పులు మిస్సింగ్ సర్వే నెంబర్ సవరణలు లాంటి ప్రతి సమస్యకి మీసేవ ద్వారా కాకుండా స్వయంగా దరఖాస్తు చేసుకునేలా భూభారతి పోర్టల్ రూపొందించారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఆర్డీవో రమణా రెడ్డి, తహసిల్దార్ ఫరుద్దిన్, ఎంపీడీవో పద్మ, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ఉద్యోగులు, రెవెన్యు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# అనారోగ్యంతో యువకుడి మృతి

## - నివాళులర్పించిన బిఆర్ఎస్ యువనేత నల్లమోతు సిద్ధార్థ



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ ః పట్టణంలోని 4వ వార్డు రాంనగర్ బంధంకు చెందిన దొండ శివ గత కొద్ది రోజుల నుండి అనారోగ్య సమస్యలతో బాధపడుతూ శనివారం మృతి చెందాడు. బిఆర్ఎస్ యువనేత నల్లమోతు సిద్ధార్థ కాగా శివ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. కార్యక్రమంలో బొడ్డు నందకిషోర్, చిమట శ్రీనివాస్, ఎలుగుబెల్లి నాగరాజు, యాదగిరి, సైదులు,బంటు శ్రీను, దుర్గాప్రసాద్, నరేష్, వెంకటరామయ్య, కిషోర్ పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టి

# ఇద్దరు యువకులు దుర్మరణం



మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రమాదవశాత్తు విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టి ఇద్దరు యువకులు దుర్మరణం చెందిన ఘటన మండలంలోని ఊకోండి గ్రామంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు, పోలీస్‌లు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బింగి మత్స్యగిరి (20), మద్రి శివకుమార్ (21)లు ఇద్దరు చిన్ననాటి ప్రాణ స్నేహితులు. ఇద్దరు వేర్వేరు రంగాలలో ప్రైవేట్ జాబ్ చేస్తున్నారు. గ్రామంలో స్నేహితుని వివాహం వచ్చి తిరుగు ప్రయాణంలో పల్సర్ బైక్ పై వెళ్తుండగా స్తంభానికి ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు. దీంతో చిన్ననాటి స్నేహితులు ఒకేసారి మృతి చెందటంతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి.ఘటనా స్థలాన్ని మునుగోడు ఎస్సై ఇరుగు రవి సందర్శించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కారు ప్రమాదం ఒక వ్యక్తికి గాయాలు



వలిగొండ, మేజర్‌న్యూస్ : భూక్యా సతీష్ 20 సంవత్సరాలు మహబూబాద్ నుంచి హైదరాబాద్‌కు తన కారులో బయలుదేరి వెళుతుండగా వలిగొండ మండలం నర్సాపురం గ్రామం వద్ద కారు అదుపు తప్పి బ్రిడ్జి మీద నుంచి కారుతో సహా కింద పడిపోయాడు తీవ్ర గాయాలు కావడంతో 108 అంబులెన్స్‌కు ఫోన్ చేసి సమాచారం అందించిన వెంటనే 108 వాహనం సంఘటన స్థలానికి చేరుకొని తీవ్ర గాయాలైన సతీష్‌ను చికిత్స నిమిత్తం108 అంబులెన్స్ లో భువనగిరి జిల్లా ఏరియా ఆస్పత్రికి తరలించారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి







మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల పరిధిలోని ఆకుపాముల గ్రామ శివారులో అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ మృతి చెందగా ఒకరికి గాయాలు ఆయన సంఘటన చోటుచేసుకుంది. పోలీస్ తెలిపిన వివరాల ప్రకారం పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం మండలం తుందూరు గ్రామానికి చెందిన చెడే యశస్విని (24) హైదరాబాదులో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తూ గ్రామంలో ఉన్న తన తండ్రి కోసం బుల్లెట్ బైక్ కొని అదే బైక్ పై తన ఫ్రెండు బడ్డు కొండ అజిత్ కుమార్ తో కలిసి ఇద్దరూ శుక్రవారం రాత్రి 7 గంటలకు హైదరాబాద్ నుంచి స్వగ్రామం తుందూరు బయలుదేరి మార్గమధ్యలో రాత్రి 12 గంటల 30 నిమిషాల సమయంలో ఆకుపాముల గ్రామ శివారులకు వచ్చేసరికి అప్పటికే 65 నెంబర్ జాతీయ రహదారి పై చనిపోయి ఉన్న గేదెను తగలడంతో బైక్ పై ఉన్న యశస్విని కిందపడగా వెనక నుండి వస్తున్న లారీ ఎం.హెచ్ 16 డిఆర్ 5251 ఆ నెంబర్ గల లారీ డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా వచ్చి అదుపుతప్పి యశస్విని డి కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందగా అచ్యుత్ కుమార్‌కి స్వల్ప గాయాలు అయినాయి అని తెలిపారు. మృతురాలి బాబాయ్ సురేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఏఎస్ఐ ద్వారా వెంకటరత్నం తెలిపారు.

# నేడు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అభినందన సభకు ఎమ్మెల్యే రాజన్న రాక



మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ఎంఎల్ఏ కోటా ఎమ్మెల్సీగా ఎన్నికై ఇటీవల పదవి స్వీకారం చేసిన కామ్రేడ్ సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అభినందన సభకి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వస్తున్నట్లు చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుంభం చేన్నారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని పి.ఆర్.ఆర్ గార్డెన్ లో మధ్యాహ్నం 3.00 లకు నెల్లికంటి సత్యంకి అభినందన సభ కలదని మండలంలోని మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సకాలంలో హాజరై విజయవంత చేయగలరనీ కోరారు.

# నేడు మండల కేంద్రంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంకు అభినందన సభ

మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర శాసనసభ్యుల కోటాలో ఎన్నికైన సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం నూతన ఎమ్మెల్సీగా పదవి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు మునుగోడులోనీ నల్గొండ రోడ్ పిఆర్ఆర్ గార్డెన్లో అభినందన సభ కలదని,ఇట్టి అభినందన సభకు ముఖ్య అతిథులుగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరియు సిపిఐ మాజీ ఎమ్మెల్యే సీపీఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి హాజరవుతున్నట్టు రైతు సంఘం జిల్లా కార్యదర్శి గురుజ రామచంద్రం,సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అభినందన సభకు సిపిఐ ,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## పాకిస్తాన్ ప్రేమికుడిని అరెస్టు చేసి పాకిస్తాన్ పంపించాలని

# స్టేషన్లో వినతి పత్రం అందజేత



మునుగోడు, మేజర్‌న్యూస్ : దేశ భద్రతకు సంబంధించిన విషయాలలో అనుచిత వ్యాఖ్యలు చేసే ఎలాంటివారిని ఉపేక్షించొద్దని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు పెంబల జానయ్య కోరారు.శనివారం బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో మునుగోడు పోలీస్ స్టేషన్లో జమీందారుకి వినతి పత్రం అందజేశారు. ఇకనుండి భారత్ పైన భారత రక్షకుల పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎవరిని వదిలిపెట్టకుండా అరెస్టు చేసి జైల్లో వేయాలని దరఖాస్తుకు కోరారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర పబ్లిసిటీ కార్యదర్శి ముంగి ధనంజయ,బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్ ,రాష్ట్ర నాయకులు భవనం మధుసూదన్ రెడ్డి, కల్వకుంట్ల తాజా మాజీ సర్పంచ్ పగిళ్ల బిక్షం, నియోజకవర్గ ప్రచార కార్యదర్శి బొబ్బిలి యాదయ్య, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కర్నాటి లింగయ్య, ప్రధాన కార్యదర్శి అక్కనపల్లి సతీష్, ఉపాధ్యక్షులు ఏర్పుల క్రాంతి కుమార్, చొల్లేటి బ్రహ్మచారి, కర్నాటి శేఖర్, కొత్త శంకర్, సీనియర్ నాయకులు ఎండి మజీద్, మండల కార్యవర్గ సభ్యులు ధామ్ విష్ణు, దళిత మోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య, ఓబిసి మోర్చా మండల ప్రధాన కార్యదర్శి నెలికంటి రమేష్ యాదవ్, బూత్ అధ్యక్షులు జక్కల కృష్ణ, వేముల శ్రీరంగం, బొజ్జ రాములు తదితరులు పాల్గొన్నారు.

## కాంటాలు వేయడంలో అలసత్వం వహిస్తున్న కొనుగోలు కేంద్రం నిర్వాహకులు

# అధికారుల పై చర్యలు తీసుకోవాలి







నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో దాన్యపు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి నెల రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు రెండు మూడు లోడులను మాత్రమే కాంటాలు నిర్వహించి పంపి నట్లు, ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి నెలరోజులు గడిచి తేమశాతం కలిగి ఉన్న ధాన్యాన్ని సైతం కాంటాలు నిర్వహించకపోవడంతో రైతులు ఆగ్రహంతో శనివారం మండల కేంద్రంలోని సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రహదారిపై ధర్నా రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రం నిర్వహకులు, వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యం వల్లే కాంటాలు త్వరితగతిన నిర్వహించడం లేదని నెల రోజులుగా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో పోసి కాంటాల కోసం ఎదురు చూడవలసి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి త్వరితగతిన కాంటాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.మండల తహసిల్దార్ శ్రీనివాసరావు ధర్నా వద్దకు వచ్చి అధికారులతో మాట్లాడి త్వరితగతిన కాంటాలు అయ్యే విధంగా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు అలసత్వం వహించిన కొనుగోలు కేంద్రం నిర్వాహకులపై, అధికారులపై విచారణ చేపట్టి నివేదికలను జిల్లా అధికారులకు సమర్పిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో చిల్పకుంట్ల గ్రామ రైతులు,మండల కేంద్రానికి చెందిన రైతులు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com



# ఉగ్రవాదుల దాడి అత్యంత హేయనీయం



మోత్కూర్, మేజర్‌న్యూస్ : జమ్మూ కాశ్మీర్ లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అత్యంత హేయనీయమని ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు మొగుళ్ళపల్లి సోమయ్య అన్నారు. శనివారం రాత్రి పెహల్గాం ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారి ఆత్మ శాంతి కోసం పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో క్రోవత్తుల తో స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుంచి, హైస్కూల్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు సోమ వెంకటేశ్వర్లు, గుజ్జ సోమనర్సయ్య, బుక్క విశ్వనాథం, అనంతుల వెంకటేశ్వర్లు, గౌరు శ్రీనివాస్, ఇమ్మడి రమేష్,వీరవెల్లి ప్రవీణ్, బుక్క కమలాకర్, గందే రంగయ్య, బుక్క రమేష్, గౌరు ప్రకాష్, మురారి శెట్టి అనిల్, సోమ హరికృష్ణ, అనంతుల అశోక్, దామెర వాసు,ఇమ్మడి వినోద్, గౌరు అరుణ్ కుమార్, మురారిశెట్టి శ్రీధర్, బండారు ప్రసాద్, గుండా నరేష్, ముక్క సత్యం, అనంతుల మణి, గుండా కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

***నల్గొండ (రామన్నపేట) :*** కాశ్మిర్ పహాలగన్‌లో యాత్రికులపై జరిగిన ఉగ్రవాద



దాడిని నిరసిస్తూ మునిపంపులలో సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో అమరులకు నివాళులర్పిస్తూ క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం మాట్లాడుతూ కాశ్మిర్ లో భారతీయులపై కాల్పులు జరిపి ఉగ్రదాడి జరిపిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని.మతం పేరుతో మారణాహోమం చేస్తున్న ఉగ్రవాదాన్ని దేశ ప్రజలంతా సంఘటీతంగా తిప్పి కొట్టాలని అన్నారు.దాడిపై సమగ్ర విచారణ జరపాలని అన్నారు.దేశ భద్రతను కట్టుదిట్టం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటి సభ్యుడు తొలుపునూరి శ్రీనివాస్,జంపాల అండాలు ల్,శాఖ కార్యదర్శి నోముల రమేష్, నాయకులు బూడిద బిక్షం,పులిపలుపుల నాగార్జున,కుక్కడుపు స్వామీ, అప్పం సురేందర్, శిరీషాల యాదగిరి, జోగుల ధనలక్ష్మి,తాళ్లపల్లి హేమలత, ఎడ్ల ధనమ్మ, బొడ్డుపల్లి సంధ్య,పోగుల ఉపేందర్,బత్తిని సందీప్,బూడిద మధు, పల్లె బాలకృష్ణ, మేకల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

***యాదగిరి కొండ :*** జమ్మూ కాశ్మీర్, పహల్గాంలోని పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పాశవిక మారణ కాండను ఖండిస్తూ శనివారం దేవస్థాన అధికారులు, సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసి ఉగ్రదాడుల్లో మరణించిన వారికి నివాళులు అర్పించారు. వారి ఆత్మలకు శాంతి కలిగి వైకుంఠ ప్రాప్తి కలగాలని, వారి కుటుంభ సభ్యులకు మనో ధైర్యముతో పాటు శ్రీ స్వామి వారి ఆశీస్సులు కలగాలని దేవస్థాన కార్యనిర్వహణాధికారి భాస్కర రావు సమక్షములో ప్రధానార్చ కులు, అర్చక సిబ్బంది ప్రత్యేక పూజలు నిర్వహించారు.భవిష్యత్తులో ఇటువంటి దాడులు జరగకుండా దేశము సశ్యశ్యామలముగా, సుభిక్షముగా ఉండాలని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని ప్రార్థించారు. ఇట్టి కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి భాస్కర రావుతో పాటు ప్రధానార్చకులు కాండూరి వెంకటాచర్యులు, దేవస్థాన ఉద్యోగ సంఘము అధ్యక్షులు జి.రమేష్ బాబు, అర్చకులు ఆలయ అధికారులు ఎస్.పి.ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



***యాదగిరిగుట్ట :*** కాశ్మీర్ లో ఉగ్రదాడి కి నిరసనగా శనివారం పట్టణ కేంద్రంలో



పాకిస్తాన్ ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం చేసి మృతి చెందిన అమరులకు శాంతి చేకూరాలని యాదగిరిగుట్ట పట్టణములోని వైకుంఠ ద్వారం నుండి అమరవీరుల స్తూపం వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం లోని పర్యాటకులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపి 27 మందిని హత్య చేశారు. కేవలం మతం ఆధారంగా ఉగ్రవాదులు అమాయక హిందువులను హత్య చేయడం సిగ్గుచేటు ఇదొక పిరికిపందల చర్యగా అభివర్ణించారు. ఎదురుగా ఎదుర్కొనే దమ్ము లేక కాశ్మీర్ లో అంతర్గత దాడులకు పాల్పడుతూ హిందువుల మృతికి కారణమైన వారిని ఉక్కు పాదంతోని అనిచి చేయాలని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సంజీవరెడ్డి, మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండ్ల పెల్లి భరత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు గుడ్ల వరలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షురాలు గుండు జ్యోతి, ఎరుకల హేమేంధర్ గౌడ్, బంధారపు బిక్షపతి గౌడ్, ముక్కెర్ల మల్లేష్ యాదవ్, సుడుగు శ్రీనివాస్ రెడ్డి, కలకుంట్ల శేఖర్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

***మిర్యాలగూడటౌన్ :*** దేశంలో ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్న తుదముట్టించాలని



మండల విద్యాధికారి బాలాజీనాయక్ అన్నారు. జమ్మూ కాశ్మీర్‌లోని పెహల్గామ్‌లో జరిగిన ఉగ్ర దాడిని ఖండిస్తూ, ప్రాణాలు కోల్పోయిన అమరులకు శనివారం పట్టణంలో బహుజన ఉపాధ్యాయుల వేదిక ఆధ్వర్యంలో కొవ్వత్తులతో నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు అమాయకులైన ఉగ్రవాదులను చంపడం పాశవిక చర్య అన్నారు. ఈ ఘటనకు పాల్పడ్డ ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలన్నారు. కార్యక్రమంలో రాపోలు పరమేష్, సైదులు, అంబటి వీరనారాయణ, స్కైలాబ్‌నాయక్, అంబటి శ్రీను, కపూర్ నాయక్, శ్రీనివాస్‌నాయుడు, శ్రీనివాస్, పంతులనాయక్, మనోహర్ పాల్గొన్నారు.

# శివాలయంలో సహస్ర ఘటాభిషేకం

వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని శివాలయంలో శనివారం తెల్లవారుజాము నుండి మధ్యాహ్నం వరకు పూజారి నందిభట్ల లక్ష్మీనారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో సహస్ర ఘటాభిషేకం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారి లక్ష్మీనారాయణ శాస్త్రి మాట్లాడుతూ కీర్తిశేషులు పాలకుర్తి వెంకటేశ్వరరావు దంపతులు, కీర్తిశేషులు రాజేశ్వరరావు దంపతులు, అదే విధంగా



శ్రీధర్ రావు, అచ్యుత రావు దంపతుల ఆర్థిక సహాయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సహస్ర ఘటాభిషేకంలో గ్రామంలోని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగిందని అన్నారు.



# మేడే ఉత్సవాలను జయప్రదం చేయండి

## సిఐటియు



వలిగొండ, మేజర్‌న్యూస్ : ప్రపంచ కార్మిక దినోత్సవం, కార్మికుల యొక్క పండుగ మే ఒకటవ తేదీ మే డేను ఘనంగా జరుపుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో సిఐటియు మండల జనరల్ బాడీ సమావేశం కొండ నరసింహ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన దాసరి పాండు మాట్లాడుతూ కార్మికులు కర్షకులు రోజుకు 12 గంటల పని విధానం వద్దని తన ప్రాణాలు బలి ఇచ్చి 8 గంటల పని విధానాన్ని సాధించుకున్న రోజు మే డే రోజు అని అన్నారు. అధికారంలో ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులు సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని వక్రీకరిస్తూ కార్మికుల చేత మెట్టి చేయిస్తున్నాయని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్ట సవరణలు తీసుకువచ్చి సంఘం పెట్టుకునే హక్కు లేకుండా, కార్మికులకు పనికి తగ్గ వేతనం అడిగే దానికి వీలు లేకుండా నాలుగు లేబర్ కోడ్లు తీసుకువచ్చి కార్మికుల గొంతు నొక్కి పడుతున్నాయని అన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న పని గంటల విధానాన్ని రద్దు చేయడం ప్రభుత్వానికి సిగ్గుచేటని విమర్శించారు బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ల ను, తీసుకువచ్చే చట్ట సవరణలు రద్దు చేసేంతవరకు కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే ఉత్సవాలను గ్రామ గ్రామాన పట్టణ కేంద్రాల్లో పెద్ద ఎత్తున నిర్వహించాలని కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి రాధారపు మల్లేశం హమాలీ కార్మిక సంఘం మండల అధ్యక్షులు జన్ని జంగయ్య, గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడవల్లి ఎల్లమయ్య, మండల కార్యదర్శి రాములు వ్యవసాయం మార్కెట్ హమాలి కార్మిక సంఘం నాయకులు నరసింహ, వలయ్య, సిఐటియు మండల నాయకులు రాములు, సత్తయ్య, అంజయ్య, జనార్ధన్, మల్లేశం, వెంకటేశం, ఎల్లయ్య, వీరస్వామి, రాములు, రేణుక, కృష్ణవేణి, లక్ష్మమ్మతదితరులు పాల్గొన్నారు.

# గుర్రంపోడు మండలంలో ముమ్మరంగా టిడిపి సభ్యత్వ నమోదు

గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : శనివారం గుర్రంపోడ్ మండలంలోని పిట్టలగూడెం, తానేదార్‌పల్లి గ్రామాలలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా నాగార్జునసాగర్ నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి మువ్వా అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించి డిజిటల్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ తన ఉనికిని చాటుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గుర్రంపోడు మండల అధ్యక్షులు షేక్ జమీల్, నాయకులు ఉడుతూరి నరసింహారెడ్డి, మంద తిరుపతయ్య, కంచర్ల వెంకన్న, కుంచకూరి శ్రీనివాస్, కర్నే రమణారెడ్డి, కట్ట యాదగిరి, బొల్లం ఎల్లేష్, పెరిక యాదయ్య, పోలె వెంకన్న, పోలె శ్రీనివాస్, పోలె ఎల్లమ్మ, పోలె ఎల్లయ్య, కట్ట పార్వతమ్మ, మంద సంజీవరెడ్డి, ఆలంపల్లి సైదయ్య తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ సభను విజయవంతం చేయండి




బొమ్మలరామారం, మేజర్‌న్యూస్ : నేడు హనుమకొండ ఎల్కతుర్తిలో జరుగనున్న బిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరం రజతోత్సవ సభకు మండలం నుండి భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు పోలగౌని వెంకటేష్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి చిమ్ముల సుధీర్‌రెడ్డి,పీఏసియస్ గూదె బాల్‌నర్సింహ, నాయకులు జూపల్లి భరత్, మన్నె శ్రీధర్, పూదూరి నవీన్‌గౌడ్,గణేష్,ఉపేందర్, నరేష్ నాయక్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



**మిర్యాలగూడటౌన్ :** ఈనెల 27వ తేదీన వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తి వద్ద నిర్వహించనున్న బిఆర్ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే నలమోతు భాస్కర్‌రావు బిఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ రజతోత్సవ సభకు నియోజకవర్గం నుండి 4170 మంది వాహనాల్లో తరలివెళ్లనున్నట్లు తెలిపారు. సభకు వచ్చే వారందరికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భోజన సదుపాయంతో పాటు తాగునీటి సదుపాయం కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. నిర్ణీత సమయంలోపు కార్యకర్తలు సభకు తరలివెళ్లేందుకు సన్నద్ధం కావాలని ఆయన సూచించారు.

**నూతనకల్ (తుంగతుర్తి)** నేడు వరంగల్‌లో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు



మండలం నుండి వేలాదిగా తరలిరావాలని మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య కోరారు. శనివారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో పతాక ఆవిష్కరణ చేసుకోని మధ్యాహ్నం 12 గంటలకల్లా కార్యకర్తలు బయలుదేరాలని అన్నారు. మన రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ దిశా నిర్దేశం చేస్తారని కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ రానున్న మూడు సంవత్సరాల కాలం కాంగ్రెస్ ప్రభుత్వం యెడల చేయాల్సి పోరాటం గురించి తెలియజేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తునికి సాయిలు, గునిగంటి యాదగిరి, క్రాంతి, కళ్యాణ్, రాంలాల్, గోపగాని వెంకన్న, బుక్యా రవి, దేశబోయిన రాము తదితరులు పాల్గొన్నారు.



**మునుగోడు :** బిఆర్ఎస్ పార్టీ వరంగల్ రజతోత్సవ సభకు మునుగోడు మండలం నుంచి అధిక సంఖ్యలో తరలి వెళ్ళనున్నట్లు బిఆర్ఎస్ పార్టీ మునుగోడు మండల అధ్యక్షుడు మందుల సత్యం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివారం వరంగల్ ఎల్కతుర్తి క్రాస్ రోడ్ వద్ద జరగనున్న పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు మునుగోడు మండలం నుంచి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కేసీఆర్ అధ్యక్షతన వరంగల్లో జరగనున్న సభ కోసం యావత్ తెలంగాణ ప్రజలు ఎంతో ఆతృతంగా ఎదురుచూస్తున్నారన్నారు. మల్లి కేసీఆర్ రావాలని ప్రజలందరూ కోరుకుంటు న్నారన్నారు. మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆదేశాను సారం ప్రతి గ్రామంలో పార్టీ 25వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసుకుని సభకి బయలుదేరాలి అని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.



**నల్గొండ (రామన్నపేట) :** వరంగల్‌లోని ఎల్కతుర్తిలో జరగబోతున్న రజతోత్సవ సభను జయప్రదం చేయాలని టిఆర్ఎస్ జిల్లా మాజి ఉపాధ్యక్షులు ఎస్.కె.చాంద్ అన్నారు. ఉద్యమ పార్టీగా మొదలైన బీఆర్ఎస్ ప్రస్థానం రాజకీయ పార్టీగా ఎదిగి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఎనలేని కృషి చేసిందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ ప్రజల ఇబ్బందులను చూసి ప్రాణాలను లెక్కచేయకుండా పోరాడి తెలంగాణాను సాధించారని రజతోత్సవ సభ తరువాత రాష్ట్రంలో కాంగ్రెస్ పతనం ప్రారంభమైందాని.ఎస్ కె చాంద్‌అన్నారు.

**కోదాడ :** చరిత్ర సృష్టించాలన్న చరిత్ర తిరగరాయాలన్న ఒక కేసీఆర్ తోనే





సాధ్యమని రాష్ట్రంలో ప్రజలకు ఏ సమస్య వచ్చినా ప్రతిపక్షంలో ఉన్నా, అధికారంలో ఉన్న ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తున్నా నాయకుడు కేసీఆర్ అని మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్, మాజీ ఎంపీ, జిల్లా పార్టీ అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ లుఅన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని గడపగడపకు వెళ్లి బొట్టుపెట్టి బిఆర్ఎస్ సభకు హాజరుకావాలని కోరారు. అనంతరం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రేవంత్ సర్కార్ లోపాలను ఎప్పటికప్పుడు ఎత్తిచూపుతూ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నమన్నారు. అసెంబ్లీ ఎన్నికల తరువాత పార్టీ కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ ప్రజల్లో ఆత్మవిశ్వాసం నింపడంలో ముందు వరుసలో ఉంటుందని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి అధికారంలో ఉన్న, ఇంకా ప్రతిపక్షంలోనే ఉన్నట్లుగా భావిస్తున్నారు అని,తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆవిర్భవించి, ఆ లక్ష్యాన్ని సాకారం చేసి, అధికార పార్టీగా రాష్ట్రాన్ని పదేండ్ల పాటు సుభిక్షంగా నిలబెట్టి, నేడు ప్రతిపక్ష పార్టీగా 16 నెలలుగా తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం ప్రభుత్వ దుర్మార్గాన్ని అడుగడుగునా చీల్చి చెండాడుతూ తెలంగాణ ప్రాంత ప్రయోజనాలే ఆశగా, శ్వాసగా కేసీఆర్ నాయకత్వాన రజతోత్సవం జరుపుకొంటున్న వేళ చరిత్రాత్మకమైన భారీ బహిరంగసభకు భారీగా తరలిరావాలని అన్నారు. చరిత్రలో అనేక సందర్భాల్లో తెలంగాణకు ద్రోహం తలపెట్టిన, ఇప్పటికీ తలపెడుతూనే ఉన్న కాంగ్రెస్ పార్టీ ద్రోహాన్ని ప్రజా సమూహంగా నిలదీద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పైడిమర్రి సత్యబాబు, ఏలూరి వెంకటేశ్వరరావు, అరె లింగారెడ్డి, టౌన్ పార్టీ అధ్యక్షులు నయుం, మాజీ కౌన్సిలర్లు అల్వాల వెంకట్, మేదర లలిత, చింతల నాగేశ్వరరావు, యూత్ అధ్యక్షులు ఇమ్రాన్ ఖాన్, పట్టణ నాయకులు కర్ల సుందర్ బాబు, సుంకర అభి నాయుడు, సంగిశెట్టి గోపాల్, ఉపేందర్ గౌడ్, తాజ్, ఉపేందర్ యాదవ్, తుపాకుల భాస్కర్, బొజ్జ గోపి, కాసాని మల్లయ్య గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**నూతనకల్ :** నేడు ఎల్కతుర్తిలో (వరంగల్) జరుగుతున్న రజతోత్సవ సభకు భారీగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు తరలిరావాలని మాజీ ఎంపీటీసీ గాడుదుల రజిత లింగరాజు యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు.



బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నేడు నిర్వహిస్తున్న కేసీఆర్ సభకు గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని కోరారు. తుంగతుర్తి మాజీ శాసన సభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం ఎర్రపహాడ్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఇరుగు అంజయ్య, మాజీ వార్డు సభ్యులు శీలం నారాయణ, కొమ్మనబోయిన అనిల్, గౌడిచర్ల లింగయ్య, కృష్ణమాచారి, ఏనుగుతల కృష్ణ, నారాయణ, మోజేష్,వెంకన్న, నాగరాజు, అశోక్, అంజయ్య, హరీష్, శ్రీను పాల్గొన్నారు.



**వలిగొండ :** నేడు వరంగల్ ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించే 25 వసంతాల రజతోత్సవ సభను భువనగిరి నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ పార్టీ. సైనికులు కేసీఆర్ మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అభిమానులు భారీ ఎత్తున తరలి వెళ్లి సభను విజయవంతం చేయాలని వలిగొండ మండల పార్టీ మాజీ అధ్యక్షులు దేగల పాండు యాదవ్ పిలుపునిచ్చారు.

## కార్మికుల హక్కులను కాల రాసే కుట్ర చేస్తున్న

# బిజెపి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు

**– సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి**

**– మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు**

**కార్మిక వర్గం సిద్ధం కావాలి**




మునుగోడు, మేజర్‌న్యూస్ : కార్మికుల హక్కులను కాల రాసే కుట్ర చేస్తున్న బిజెపి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదనీ సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి విమర్శించారు. శనివారం మండల కేంద్రంలో సిఐటియు మండల కన్వీనర్ వరుకుప్పల ముత్యాలు అధ్యక్షతన మునుగోడు మండల సాధారణ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగానికి విరుద్ధంగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మిక హక్కులను కట్టుబానిసలుగా మార్చేందుకు పెద్ద కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై మే 20న 11 కేంద్ర కార్మిక సంఘాలు నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మిక వర్గం సిద్ధం కావాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.బిజెపి ప్రభుత్వం చేస్తున్న దాడికి వ్యతిరేకంగా మే 20న 11 కేంద్ర కార్మిక సంఘాలు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ ఫెడరేషన్లు దేశవ్యాప్తంగా చేస్తున్న సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.మోడీ విధానాలపై కార్మిక వర్గం ప్రతిఘటనే మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మె అని అన్నారు.145 కోట్ల ప్రజల ప్రయోజనాల కోసం జరిగే ఈ దేశభక్తియుత సమ్మెలోకార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం, రైతు సంఘం జిల్లా నాయకులు సాగర్ల మల్లేష్, డివైఎఫ్ఐ జిల్లా సహా కార్యదర్శి మిర్యాల భరత్, రైతు సంఘం మండల కార్యదర్శి వేముల లింగస్వామి, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జీడిమడ్ల సైదులు, ఎర్ర అరుణ, ఎన్.లక్ష్మి, నీరుడు రాజ్యలక్ష్మి, ఎన్ పెద్దమ్మ, సంపూర్ణ, లలిత, సరిత, టి.ధనలక్ష్మి, ఎస్.వసుమతి, ఎన్ లింగమ్మ, పి.పద్మ, సిహెచ్ గంగ పాల్గొన్నారు.


# రేపు ప్రజావాణి రద్దు

భువనగిరి, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూ భారతి (ఆర్.ఓ.ఆర్.) చట్టం పై అవగాహన సదస్సులు గ్రామాలలో విస్తృతంగా నిర్వహిస్తున్నందున, ఈ నెల 28 వ తేదీన నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా రద్దు చేయడం జరిగిందని, ప్రజలు గమనించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి, ఫిర్యాదులు ఇచ్చేందుకు కలెక్టర్ కార్యాలయానికి రాకూడదని, అధికారులకు సహకరించాలని కోరారు.

సూర్య
www.suryaa.com



# వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే వేముల వీరేశం



చిట్యాల (నార్కట్‌పల్లి), మేజర్‌న్యూస్ : నార్కట్‌పల్లి మండలంలోని పోతనేనిపల్లి గ్రామంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సొంత నిధులతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను శనివారం ప్రారంభించి మాట్లాడారు. వేసవిలో నీటి ఎద్దడి లేకుండా సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, జేరిపోతుల భరత్, సత్తయ్య, దూదిమెట్ల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# షాప్ యజమానులతో ట్రాఫిక్ సమస్యలపై అవగాహన సదస్సు

## – నార్కట్‌పల్లి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కె.నాగరాజు



చిట్యాల (నార్కట్‌పల్లి), మేజర్‌న్యూస్ : నల్లగొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు భువనగిరి రోడ్ లో ఉన్న కనకదుర్గ గుడి దగ్గర నుండి బస్టాండ్ వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న షాపు యజమానులతో శనివారం నార్కట్‌పల్లి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కె.నాగరాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ట్రాఫిక్ డైవర్షన్ వల్ల కలుగుతున్నటువంటి సమస్యలపై అవగాహన కల్పించి పలు సూచనలు చేశారు. రోడ్డుకిరువైపులా ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తున్న పండ్లబండ్లు, కూరగాయల పండ్లు, టిఫిన్ సెంటర్లు, చికెన్ షాప్‌లు, ఆటో యజమానులకు నేషనల్ హైవే ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తయ్యేంతవరకు ట్రాఫిక్ ఇబ్బంది కలిగించకుండా దూరంగా బండ్లను పెట్టుకోవాల్సిందిగా సూచించినారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను, చిట్యాల ఎస్ఐ ఎన్.ధర్మ, మున్సిపల్ సానిటరీ ఇన్స్‌పెక్టర్ ఎం శ్రవణ్ కుమార్, పోలీస్ సిబ్బంది, వివిధ షాపుల వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు తప్ప ప్రజలు లేరు

## – మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కాటం వెంకటేశం

చిట్యాల, మేజర్‌న్యూస్ : బిఆర్ఎస్ పార్టీలో ఉద్యమకారులు ఎవరూ లేరని, రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు మాత్రమే బిఆర్ఎస్ లో కొనసాగుతున్నారని చిట్యాల మాజీ



మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకటేశం అన్నారు. చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులని అడ్డం పెట్టుకుని పదేపదే ప్రభుత్వాన్ని పడగొడతామని అంటున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసిన కళాకారులు ఉద్యమకారులు ఎవరు కూడా ఆ పార్టీలో లేరన్నారు. కేటీఆర్, హరీష్ రావు, చిరుమర్తి లింగయ్యలు అన్ని వర్గాల ప్రజలు మా వెంటే ఉన్నారని చెప్పుకుంటూ టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సభకు రావాలని అంటున్నారని, మీ వెంట ఉద్యమ కాలం నుండి పనిచేసిన కార్యకర్తలు ఎవరు లేరని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేదలకు సన్న బియ్యం, ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు నిరుద్యోగులకు గ్రూప్ 1 ,గ్రూప్ 2 ద్వారా ఉద్యోగాలు కల్పించడం జరిగిందని అన్నారు ప్రజలు మీరు చెబితే వినే స్థితిలో లేరని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మీనరసింహ పాల్గొన్నారు.

# సెల్ టవర్ నిర్మాణ పనులు ఆపివేయాలి



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో గల పెద్ద చెరువు బఫర్ జోన్‌లో నిర్మిస్తున్నటువంటి సెల్ టవర్ నిర్మాణ పనులు ఆపేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం సెల్ టవర్ నిర్మాణ పనులు నిలిపివేయాలని కోరుతూ జిల్లా పరిపాలన అధికారి జగన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ప్రాణాలతో సెల్ టవర్ యాజమాన్యం చెలగాటమాడుతుందని, అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. బఫర్ జోన్ లో ఏర్పాటు చేస్తున్న సెల్ టవర్ నిర్మాణ పనులను రెవిన్యూ శాఖ సర్వే చేసి నిర్మాణ పనులు ఆపేయాలని ఆర్డర్లు ఇవ్వడం జరిగిందని,మున్సిపల్ కార్యాలయం నుండి కూడా ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని మున్సిపల్ కమిషనర్ ధ్రువీకరించడం జరిగిందన్నారు. సెల్ టవర్ నిర్మాణానికి ట్రాన్స్కో, ఇరిగేషన్, మున్సిపల్ శాఖ వారు వ్యతిరేకిస్తున్నారని వారన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండానే పనులు ఎవరి ప్రోద్బలం తోటి చేస్తున్నారో అధికారులు సమాధానం చెప్పాలన్నారు. ఈ సెల్ టవర్ నిర్మాణం నిలిపి వేయకపోతే హైడ్రా కమిషనర్ రంగనాథ్ దృష్టికి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తీసుకెళ్లనున్నట్లు తెలిపారు.సెల్ టవర్ నిర్మాణాన్ని ఆపి వేయకపోతే ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తావని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గుండు వెంకట నర్సు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రు అనిల్ కుమార్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని పర్యటన ఏర్పాట్లపై సమీక్ష



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మే 2వ తేదీన అమరావతి రాజధాని నిర్మాణ పనులను పునః ప్రారంభించేందుకు అమరావతి రానున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడి పర్యటన ఏర్పాట్లపై శనివారం రాష్ట్ర సచివాలయం వెనుక ఏర్పాటు చేస్తున్న సభా వేదిక ప్రాంగణంలో ప్రధాని పర్యటన ఏర్పాట్ల పర్యవేక్షణ నోడలు అధికారి వీరపాండ్యన్ సంబంధిత నోడలు అధికారులతో ఏర్పాట్లను సమీక్షించారు. ఈసందర్భంగా వీరపాండ్యన్ మాట్లాడుతూ వివిధ టాస్కులు కేటాయించిన అధికారులు ఆయా పనులన్నీ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.టెంటటివ్ కార్యక్రమం ప్రకారం ప్రధాని మోడి మే 2న మధ్యాహ్నం 3గం.లకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుని అక్కడ నుండి హెలికాప్టర్లో రాష్ట్ర సచివాలయానికి చేరుకుని 1.4కి.మీల మేర రోడ్డు షో ద్వారా సచివాలయం వెనుక ఏర్పాటు చేసిన సభా ప్రాంగణానికి చేరుకుంటారని తెలిపారు.తదుపరి సుమారు లక్ష కోట్ల రూపాయల విలువైన అమరావతి రాజధాని నిర్మాణ పనుల పునః ప్రారంభానికి శంఖుస్థాపనతో పాటు పలు అభివృాఎద్ధి పనులకు ప్రధాన మంత్రి ప్రారంభోత్సవం చేయనున్నట్లు చెప్పారు.సభ అనంతరం సా.5.గం.లకు సభా ప్రాంగణం నుండి హెలీకాప్టర్లో గన్నవరం విమానాశ్రయానికి చేరుకుని ఢిల్లీ బయలు దేరుతారని చెప్పారు.ప్రధాని సభకు వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ప్రముఖులు చేరుకునేలా 8 రూట్లను సిద్ధం చేయడం జరుగుతోందని, వాహనాలు పార్కింగ్ కోసం 9 పార్కింగ్ స్థలాలను గుర్తించి అక్కడ తాగునీరు,ఆహారం, మరుగుదొడ్లు వంటివి వసతులు కల్పించడం జరుగుతుందన్నారు.

# సజ్జల శ్రీధర్‌రెడ్డికి రిమాండ్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఏ6గా ఉన్న సజ్జల శ్రీధర్‌రెడ్డిని అరెస్ట్ అయ్యారు. ఆయనను నేడు విజయవాడలోని ఎసిబి కోర్టులో ప్రవేశపెట్టగా మే 6వ తేది వరకు న్యాయమూర్తి రిమాండ్ విధించారు.. దీంతో ఆయనను జిల్లా జైలుకు తరలించారు. కాగా, ఈ కేసులో ఏ1గా ఉన్న రాజ్ కసిరెడ్డి, ఏ8గా ఉన్న ఆయన తోడల్లుడు చాణక్యను అధికారులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఇక ఈ కేసులో ఎ 6 గా ఉన్న సజ్జల శ్రీధర్‌రెడ్డిని ఎపి సిట్ అధికారులు గత రాత్ర హైదరాబాద్ లో అరెస్ట్ చేశారు. హైదరాబాద్ నుంచి విజయవాడకు తరలించారు..నేటి ఉదయం ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించి ఎసిబి కోర్టులో సిట్ అధికారులు హాజరుపరిచారు.. కేసు డైరీని పరిశీలించిన న్యాయమూర్తి రిమాండ్ విధిస్తూ ఆదేశాలు జారీ చేశారు.

# మాజీ ఎంపీ బుట్టా రేణుక ఆస్తుల వేలం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రభుత్వ రంగానికి చెందిన జీవిత బీమా సంస్థ ఎల్ఐసీకి అనుబంధ విభాగం ఎల్ఐసీ హెచ్ఎఫ్ఎల్ నుంచి రూ.310 కోట్లు అప్పును వైసీపీ మాజీ ఎంపీ బుట్టా రేణుక దంపతులు తీసుకున్నారు. అయితే వాటిని ఈ దంపతులు తిరిగి చెల్లించ లేదు. దీంతో వారి ఆస్తులను వేలం వేసే దిశగా అడుగులు సాగుతోన్నాయి. కొంత కాలం పాటు కిస్తీలు సక్రమంగానే వీరు చెల్లించారు. కానీ గత ఐదేళ్లగా వీరు ముఖం చాటేశారు. సంస్థ ప్రతినిధులు పలుసార్లు నోటీసులు పంపి.. వారితో చర్చించింది. కానీ అవి విఫలమయ్యాయి. దీంతో వారి ఆస్తులను వేలం వేసేందుకు ఎల్ఐసీ చర్యలు చేపట్టింది. బుట్టా రేణుక, ఆమె భర్త నీలకంఠలు 2018లో 15 ఏళ్ల కాలవ్యవధిలో తిరిగి చెల్లించేలా రూ.310 కోట్ల రుణం తీసుకున్నారు. బుట్టా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్, బుట్టా కన్వెన్షన్ సర్వీసెస్ లిమిటెడ్, మెరిడియన్ ఎడ్యుటెక్ సర్వీసెస్ కార్యకలాపాలకు ఆ రుణాన్ని వినియోగించారు. ఈ రుణంపై సుమారు రూ.40 కోట్ల వరకు చెల్లించారు. అసలు,వడ్డీ కలిపి ఇంకా రూ. 340 కోట్ల వరకు చెల్లించాల్సి ఉంది. వడ్డీ భారం ఎక్కువగా ఉన్నందున కొన్ని ఆస్తులు విక్రయించి రుణం రీషెడ్యూలు చేయాలని వారు కోరారు. కానీ నిబంధనలకు విరుద్ధంగా ఈ ప్రతిపాదన ఉందని హెచ్ఎఫ్ఎల్ ప్రతినిధులు అంగీకరించ లేదు. ఆ క్రమంలో పలు ప్రతిపాదనలను సంస్థ ప్రతినిధుల ఎదుట ఆ దంపతులు ఎదుట ఉంచారు. అందుకు వారు సమ్మతించలేదు. దీంతో బుట్టా రేణుక దంపతులకు చెందిన బంజారాహిల్స్‌లోని ఐదువేల గజాల ఆస్తిని రూ.145 కోట్లకు వేలం వేయగా ఎవరూ ముందుకు రాలేదు. మాదాపూర్‌లోని 7,205 చ.గజాల్లో ఉన్న బుట్టా కన్వెన్షన్ వేలానికీ సైతం స్పందన లేదు. ఈ నేపథ్యంలో ఈ ఆస్తులను మరోసారి వేలానికీ ప్రయత్నిస్తున్నారు. వీరి ఆస్తులను కొనుగోలు చేస్తే భవిష్యత్తులో ఏమైనా ఇబ్బందులు తలెత్తే అవకాశముందని భయంతో ఎవరు ముందుకు రావడం లేదనే ఓ చర్చ సైతం సాగుతోంది.



# వేగంగా వివేకా హత్య కేసు విచారణ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మాజీ మంత్రి వైఎస్ వివేకా హత్య కేసులో సాక్షులుగా ఉన్న వారు ఒక్కొక్కరుగా అనుమానాస్పద స్థితిలో మృాఎతి చెందడంపై సిట్ విచారణ చేపట్టింది. ఇందులో భాగంగా వివేకా కేసు సాక్షుల్లో ఒకరైన కసునూరు పరమేశ్వర్ రెడ్డిని పులివెందుల్లో సిట్ పోలీసు అధికారులు శనివారం విచారించారు. అలాగే ఈ కేసులో మరో కీలక సాక్షి మృాఎతుడు రంగన్న భార్య సుశీలమ్మను విచారణకు రావాల్సిందిగా సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. వివేకా హత్య కేసులో మొత్తం ఆరుగురు సాక్షులు మృాఎతి చెందిన విషయం తెలిసిందే. అయితే ఇటీవల కీలక సాక్షి అయిన రంగన్న మృాఎతితో ఈ కేసును కూటమి ప్రభుత్వం ( ) సీరియస్‌గా తీసుకుంది. వరుసగా సాక్షులు మృాఎతి చెందుతుండటం.. ఎందుకు చనిపోతున్నారు అనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఇటీవల చనిపోయిన రంగన్న కేసును పోలీసులు తిరగదోడుతున్నారు. రంగన్నకు ముందు వరుసగా ఐదుగురు సాక్షులు మరణించారు. దీంతో సాక్షుల వరుస మరణాలపై విచారణ నిమిత్తం ఇటీవల సిట్‌ను ఏర్పాటు చేసింది కూటమి ప్రభుత్వం. దీంతో గత కొంతకాలంగా పులివెందులలో సిట్ అధికారులు విచారిస్తున్నారు. వివేకా కేసులో సాక్షులుగా ఉన్న వారి మృాఎతి వెనక మిస్టరీ ఏంటనే దానిపై సిట్ ఫోకస్ పెట్టింది. ప్రస్తుతం పులివెందులలో సిట్ విచారణ కొనసాగుతోంది. మొదటగా.. మాజీ మంత్రి వివేకా హత్య జరిగిన సమయంలో సాక్షిగా ఉన్న కుసునూరు పరమేశ్వర్ రెడ్డి ఈరోజు సిట్ అధికారులు విచారిస్తున్నారు. నోటీసులు ఇవ్వకుండా విచారించడంపై పరమేశ్వర్ రెడ్డి వాగ్వాదానికి దిగాడు. అయినప్పటికీ అతడిని తీసుకువచ్చి పులివెందుల్లో విచారిస్తున్నారు. ఇతనితో పాటు ఇటీవల మృాఎతి చెందిన కీలక సాక్షి రంగన్న భార్య సుశీలమ్మ్మ కూడా విచారణకు పిలిపించింది సిట్. ఈ మేరకు సుశీలమ్మకు సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. ఈరోజు సాయంత్రం విచారణకు రావాల్సిందిగా నోటీసుల్లో పేర్కొన్నారు.

## రహీంను పరామర్శించిన మొహమ్మద్ షానూర్ బాబా



భువనగిరి, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది, తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కమిటీ లీగల్ అడ్వైజర్, ఎం.ఏ.రహీం తల్లి ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకున్న తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా శనివారం ప్రముఖ న్యాయవాది, అంజుమన్ కమిటీ అధ్యక్షులు ఎం.ఎ రహీం స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్నాబత్తిని మత్యాస్, ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ సుజావుద్దీన్, జిల్లా కార్యవర్గ సభ్యులు జి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ధాన్యం దిగుమతి కాగానే ట్యాబ్ నమోదును పూర్తి చేయాలి

### తహసిల్దార్ శ్రీనివాసరావు



నూతనకల్, మేజర్‌న్యూస్ : ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే మిల్లర్ వద్ద ధాన్యం దిగుమతి కాగానే ట్రక్ సీట్ ప్రకారం ట్యాబ్ నమోదును పూర్తి చేసి బిల్ పేమెంట్ అయ్యేటట్లుగా కొనుగోలు కేంద్రాల నిర్వహకులు జాగ్రత్త వహించాలని మండల తహసిల్దార్ శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండల పరిధిలోని యడవల్లి, గుండ్ల సింగారం గ్రామాలలోని దాన్యము కొనుగోలు కేంద్రాలను పరిశీలించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రానికి రైతులు నాణ్యమైన, తేమశాతం కలిగిన ధాన్యాన్ని తీసుకువచ్చి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు.కొనుగోలు కేంద్రం నిర్వాహకులు మిల్ ట్యాగ్గింగ్ ఇబ్బందిని తెలియజేయగా ఆ విషయాన్ని వెంటనే ఆర్డీవో, అడిషనల్ కలెక్టర్ల దృష్టికి తీసుకు వెల్లినట్లు వారు తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటా మని పేర్కొన్నారు. ఈ పరిశీలనలో ఏఈఓ, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, రైతులు పాల్గొన్నారు.

## చిన్నారులకు కంటి వెలుగు కార్యక్రమం

చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలంలోని నేరడ గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రాలలో నల్లగొండ ఆర్బీఎస్కే ఆధ్వర్యంలో శనివారం ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మునుగోడు సిడిపిఓ లావణ్య కుమారి, వైద్యాధికారి డాక్టర్ గాయత్రి, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రజిత, డాక్టర్ అనిల్ బాబు, ఫార్మసిస్ట్ కవిత, అంగన్వాడీ టీచర్లు పి.అలివేలు, మంగమ్మ, బి.సుజాత, కే.నాగరాణి, ఆశా వర్కర్లు, ఆయాలు పాల్గొన్నారు.



## పుస్తకావిష్కరణ



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పెన్షనర్ సంఘం నందు శ్రీ రామ కవచం వెంకటేశ్వర్లు  రచించిన వందే గురుపరంపరం అనే పద్య కృతిని శనివారం మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చంద్రరావు, రాష్ట్ర పెన్షనర్ సంఘం ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య డాక్టర్ జాస్తి సుబ్బారావులు ఆవిష్కరించారు. ఈ సభకు విశ్రాంతి తెలుగు లెక్చరర్ శ్రీ మంత్రి ప్రగడ భర్త రావు  సబ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ  రచన చేయటం అందరికీ సాధ్యం కాని పని అని, ప్రతి రచనలోనూ కవి సమాజ అభ్యుదయం, లోకహితం కోరుకుంటారని ఇలా రచనలు చేయడం వలన పుస్తకాలు ప్రజలు చదవడం వలన సమాజంలో శాంతి అహింస పరస్పర సహకారం వర్ధిల్లుతుందని వక్తలు అన్నారు. చివరిగా శ్రీ రామ కవచం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తనది ఇది పదవ పుస్తకమని,, తన మనసులోని భావాలను ముఖ్యంగా నా అభివృద్ధికి తోడ్పడిన గురువులకు మరియు తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ కావ్యాన్ని వెలువరించా నని, సంఘంలో శాంతి అభ్యుదయం ప్రజలంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరుకున్నానని రచయిత తెలియజేశారు. ఈ కార్యక్రమంలోనాగు బండి రంగా మరియు కొండపల్లి శేష ప్రసాద్, ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ పుప్పాల కృష్ణమూర్తి, వేనేపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో

## కొవ్వొత్తుల ర్యాలీ

### – ఉగ్రవాదుల దాడిని ఖండించిన దేశబోయిన నరసింహ




చిట్యాల, మేజర్‌న్యూస్ : జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోని పహాల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడికి నిరసనగా ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రామన్నపేట డివిజన్ డివైఎఫ్ఐ మాజీ అధ్యక్షులు దేశబోయిన నరసింహ, చిట్యాల మండల అధ్యక్షులు పంది నరేష్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఆరూరి ప్రణీత్‌లు మాట్లాడుతూ ఉగ్రవాదుల దాడి ప్రజాస్వామ్యంపై దాడి అన్నారు. ఉగ్రవాదాన్ని అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, ఉగ్రవాదం అరికట్టేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలకు ప్రజలు ప్రతి ఒక్కరు సహకరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు కునూరు గణేష్, గోలి సాయికిరణ్, ఆడపు రమేష్, ఆరూరి పవన్, మేడి మనోజ్, ఎస్ఎఫ్ఐ నాయకులు గోలి తరుణ్, మెరుగుమల్ల  శ్రీశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గోలి అండాలుకు నివాళులు అర్పించిన అంతటి నరసింహా గౌడ్

చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలం లోని వెలిమినేడు గ్రామానికి చెందిన గోలి అండాలు గుండెపోటుతో శుక్రవారం  మధ్యాహ్నం మృతి చెందగా ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి నరసింహ గౌడ్ ఆమె మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చీమల వీరేశం యాదవ్ కూడా



ఆ కుటుంబానికి ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టేకుల అంజి రెడ్డి , మాజీ ఉపసర్పంచ్ ఏనుగు సుధాకర్ రెడ్డి, మాజీ వార్డ్ సభ్యులు అంతటి రాజు, కాటం సత్తయ్య, కంచుకొమ్ముల శ్రీను, గోలి గణేష్,  నాతి స్వామి, గోలి శంకరయ్య, ముడుపు యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య సమక్షంలో కాంగ్రెస్ మైనార్టీ సెల్ నాయకుడు

## బిఆర్ఎస్‌లో చేరిక



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి ఎండి గౌస్ శనివారం నార్కట్‌పల్లిలో మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికల్లో అమలుకు సాధ్యం కానీ హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో పట్ల విరక్తి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జడల ఆది మల్లయ్య యాదవ్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కూరేళ్ల లింగస్వామి, చిట్యాల పట్టణ నాయకులు ఆగు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మేడేను జయప్రదం చేయండి

### సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ

చిట్యాల (నార్కట్‌పల్లి), మేజర్‌న్యూస్ : మేడే స్ఫూర్తితో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాల పై మే 20న 11 కేంద్ర కార్మిక సంఘాలు నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మిక వర్గం సిద్ధం కావాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. సిఐటియు నార్కెట్ పల్లి మండల ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ సమావేశం శనివారం బి జానయ్య అధ్యక్షతన సిఐటియు కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మే1న ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఆ మేడే అమరవీరుల స్ఫూర్తితో వారు సాధించిన హక్కులపై బిజెపి ప్రభుత్వం చేస్తున్న దాడికి వ్యతిరేకంగా మే 20న 11 కేంద్ర కార్మిక సంఘాలు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ ఫెడరేషన్లు దేశవ్యాప్తంగా చేస్తున్న సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న, నాయకులు చింత సంగీత, లింగాల నరసమ్మ, చెరుకు శ్రీకాంత్, మారయ్య, యాదయ్య, అంజయ్య, శ్యామల, పవిత్ర, లింగమ్మ  పాల్గొన్నారు.



సూర్య


# ప్రభుత్వ అభివృద్ధిలో పాలుపంచుకునే కాంట్రాక్టర్లు రక్షించాలి






నల్గొండ, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ అభివృద్ధిలో పాలుపంచుకునే కాంట్రాక్టర్లు రక్షించాలని బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జాతీయ ఉపాధ్యక్షుడు డివిఎన్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఎంఎన్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నల్గొండ సెంటర్ జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం కాంట్రాక్టర్ల సమస్యల పై చర్చించాలని, వారి బిల్లులు చెల్లించడం జటిలంగా అయినాయని, జిల్లా మంత్రులైన రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పౌరసరఫరాల మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జిల్లా అభివృద్ధిలో వివిధ పనులు చేసే కాంట్రాక్టర్లను రక్షించుకోవడంతోపాటు చిన్న కాంట్రాక్టర్లు రాష్ట్రం మొత్తంలో మెయింటెనెన్స్ కాంట్రాక్టర్లు ఆర్‌అండ్‌బిలో 100 కోట్లు ఇస్తే 22 వందల బిల్లులు క్లియర్ అవుతాయని రోడ్ల మరమ్మతులకు ఐదు వేల నుంచి 20 లక్షల వరకు వీరు చేసిన పనులు ఉన్నాయని, వాటిని వెంటనే ఇప్పించాలని ముఖ్యమంత్రిని ఇతర మంత్రులను వేడుకుంటున్నామని అన్నారు. చిన్న కాంట్రాక్టర్ల బిల్లు ఇచ్చి వారికి తోడ్పాటు అందించాలని అన్నారు. కాంట్రాక్టర్లకు వర్క్ షాప్ ఏర్పాటు చేసి ఎంత డబ్బులు ఇస్తారో ఏమేమి పనులు చేయాలో నిర్ణయిస్తే పనులు చేసి ప్రభుత్వానికి అండగా ఉంటామని అన్నారు. రాష్ట్రంలో లక్ష మందికి కాంట్రాక్టర్లు ప్రత్యక్షంగా, పరోక్షంగా మూడు లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్నామని వారిని రక్షించుకోవాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉందని, ఒక కాంట్రాక్టర్ ను తయారు చేయాలంటే కొన్ని సంవత్సరాలు పడుతుందని డబ్బు ఎంతైనా తేవచ్చు అని వీరిని నేలకొరికే లాగా చేయొద్దని కోరుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఇటీవల బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన డివిఎన్ రెడ్డిని జిల్లా సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ చైర్మన్ కృష్ణారావు, సిడిఐ చైర్మన్ భాస్కర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవీందర్ రెడ్డి కోశాధికారి సంతోష్ రెడ్డి నలగొండ చైర్మన్ భాస్కర్ రెడ్డి, సత్యనారాయణ, మెదక్ జిల్లా బాధ్యులు సత్యమయ్య, కోకాపేట వినయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారికి నివాళులు అర్పించారు.

# మే డేను జయప్రదం చేయండి

## ఏఐటియుసి మేడే పోస్టర్ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం




నల్గొండ, మేజర్‌న్యూస్ : నల్లగొండ ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో 139వ మేడే పోస్టర్‌ను శనివారం ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నెల్లికంటి సత్యం మాట్లాడుతూ అమెరికాలోని చికాగో నగరంలో కార్మికుల రక్తంతో తడిసిన పోరాట దినోత్సవం మే డేను కార్మికులు జయప్రద చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్మికులు కొట్లాడి సాధించుకున్న అనేక కార్మిక చట్టాలను రద్దుచేస్తూ, పనిగంటలను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా 12 గంటలుగా మార్చుటకు కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్‌లను ముందుకు తెచ్చిందని విమర్శించారు. నేడు దేశంలో అసంఘటితరంగా కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా వారికి కనీసం పని భద్రత, ఎలాంటి సౌకర్యాలు లేవని, కనీస వేతనాలకు నోచుకోక వారు దుర్భర జీవితం కొనసాగిస్తున్నారని అన్నారు. ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్ట్, ఔట్‌సిర్సింగ్ స్కీమ్ వర్కర్లను క్రమబద్ధీకరించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మేడే సందర్భంగా అన్ని గ్రామాల్లో మండల కేంద్రాల్లో పని ప్రదేశాల్లో జెండాలు ఎగురవేయాలని, కార్మికులు, ఉద్యోగులు, అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కేవిఎస్ రెడ్డి, పానేమ్ వెంకటరావు, డివిజన్ కార్యదర్శి వి.లెనిన్, భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షులు గుండె రవి, జి.నరేందర్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి ఎన్‌ఆర్‌సి రాజు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయ సాధన కొరకే జన జాతర

## 28 సోమవారం సాయంత్రం 5 గంటలకు పెద్ద గడియారం సెంటర్‌లో

## కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున వెల్లడి



నల్గొండ, మేజర్‌న్యూస్ : దేశంలో అస్పృశ్యత అంటరానితనం, కుల వివక్షత సామాజిక దోపిడీ వంటి అసమానతులపై అక్షర యుద్ధం చేసినా యోధులు మహాత్మ జ్యోతిబాపూలే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కులవృక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున తెలిపారు. శనివారం దొడ్డి కొమరయ్య భవనంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ఈనెల 28న సాయంత్రం ఐదు గంటలకు నల్లగొండ పెద్ద గడియారం సెంటర్లో జరిగే పూలే అంబేద్కర్ జన జాతరలో వేలాదిగా ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఆటపాట మాట కళాకారుల చేత సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. మహనీయులు ఎదుర్కొన్న కుల వివక్షతలే వారిని శక్తివంతంగా తయారు చేశాయని తాగే నీళ్ల వద్ద చదువుకునే చదువు దగ్గర అవమానం ప్రారంభమై లెక్కకు దొరకని అంతరాలను చవిచూసి అవమానాలు ఎదుర్కొన్న చోటనే హక్కులను సాధించుకోవాలనే దృఢ సంకల్పంతో అంతరాలకు కారణమైన మూలాలను పెకిలించారని, ఆత్మగౌరవం సమానత్వం కుల నిర్మూలనకై పోరాడదాం అని తెలిపారు. సమ సమాజ స్థాపన ధ్యేయంగా సామాజిక పోరాటాలకు పదును పెడుతూ కుల వివక్షతలపై ప్రతిఘటన పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సామాజిక ప్రజా సంఘాలు నాయకులు కవులు కళాకారులు మేధావులు, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా తెలియజేశారు ఈ జన జాతరలో ఉస్మానియా యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కాశీం, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, బహుజన యుద్ధనౌక డాక్టర్ ఏపూరి సోమన్న, కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్ బాబు, విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య, తెలుగు అధ్యాపకురాలు ఎంజి యూనివర్సిటీ అనిత, మరియు సామాజిక ప్రజాసంఘాల నాయకులు పాల్గొని ప్రసంగిస్తారని తెలియజేశారు. పట్టణ ప్రజలు పుర కుటుంబాలతో సహా హాజరై జయప్రదం చేయవలసిందిగా కోరారు. పత్రికా విలేకరుల సమావేశంలో కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు బొట్టు శివకుమార్ జిల్లా ఉపాధ్యక్షులు గాదె నరసింహ సహాయ కార్యదర్శి బొల్లు రవీందర్ కుమార్ జిల్లా కమిటీ సభ్యులు సైదులు పాల్గొన్నారు.

# మర్రిగూడ ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవం



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో ఉన్న 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం తెల్లవారుజామున వైద్యులు సాధారణ ప్రసవం విజయవంతంగా నిర్వహించారు. వివరాలు ఇలా ఉన్నాయి మండలంలోని అంతంపేట గ్రామపంచాయతీ పరిధి సోమరాజుగూడానికి చెందిన సి.విజయ అనే గర్భిణీ స్త్రీకి శుక్రవారం రాత్రి పురిటి నొప్పులు రావడంతో ఆమె భర్త రవి ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చారు. గర్భిణీ మహిళను పరిశీలించిన డ్యూటీ డాక్టర్ ఫౌజియా ఆమెకు వైద్య సేవలు అందించారు. శనివారం తెల్లవారుజామున సుమారు 12:30 గంటలకు సాధారణ కాన్పు ద్వారా ఆడ కూతురు జన్మించినట్లు డాక్టర్ ఫౌజియా తెలిపారు. తల్లి కూతురు ఆరోగ్యం క్షేమంగా ఉన్నారని బేబీ బరువు మూడు కిలోలు ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. సాధారణ కాన్పు అయ్యేటట్లు మెరుగైన వైద్యం అందించిన డాక్టర్ సౌజి యాకు సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్ నాయక్ అభినందనలు తెలిపారు. ఈ మధ్యకాలంలో ప్రైవేట్ హాస్పిటల్‌లో డెలివరీలు సిజేరియన్ పద్ధతిలో జరుగుతుండగా మర్రిగూడ ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవం జరగడం విశేషంగా చెప్పుకోవచ్చు. వైద్య సిబ్బంది మౌనిక, సంధ్య ఉన్నారు.



# గౌరీలు కూల్చిన వారి పై చర్యలు తీసుకోవాలి

## తుక్కాపూర్ గ్రామస్తులు ఇన్చార్జి తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేత

భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి మండల పరిధిలోని తుక్కాపూర్ గ్రామంలో ఇటీవల రాత్రి వేళలో గుట్టు చప్పుడు కాకుండా గ్రామంలో గౌరీ లు కూల్చిన విషయం విధితమే.వంద సంవత్సరాల నుండి గ్రామస్తులు కూల్చిన చోటనే గోరీలు,బొందలు పెడుతున్నారని గ్రామస్తులు కాగా కొందరు వ్యక్తులు గ్రామస్తుల పరువు ప్రతిష్టలు భంగం కలిగించే విధంగా, అసభ్యకరంగా వ్యవహరిస్తూ, మానసికంగా మనోభావాలకు, వేధింపులకు గురిచేస్తూ, మాపై దుర్భాషలాడుతున్నారని, గ్రామ వాస్తువులు ఆరోపిస్తున్నారు. గోరీలను అక్రమంగా కూల్చిన సదరు వ్యక్తులపై ప్రభుత్వపరంగా కఠిన చర్యలు తీసుకోని గ్రామస్థులకు న్యాయం చేయాలని డిప్యూటీ తాసిల్దార్ కళ్యాణ్ కు వినతిపత్రం ద్వారా ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జనగాం పాండు, నల్ల మాసు సత్యనారాయణ, జనగామ అశోక్, ఎదునూరి రవి, ఏదునూరి వెంకయ్య, ఏడు మేకల మహేష్, నోముల మహేందర్రెడ్డి,జనగామ మహేష్, రత్నాపురం వెంకటేశం, ఏదునూరి చంద్రపాల్, పుట్ట వీరయ్య, రాసాల మల్లేశం, తదితరులు ఉన్నారు.